జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 2 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

# పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

–కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




*పాల్వంచ, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధి కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ సందర్శించారు. కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్నికలియ తిరుగుతూ మరింత అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించాలని, పర్యాటకులను ఆకర్షించే విధంగా వెదురు బొంగు లతో కట్టడాలు చేయాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా కుటుంబానికి... రక్షణ కల్పించండి.. సారూ...

- మామ అండతోనే బాస్ భూకబ్జాలు
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో బాస్ పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు
- మూడేళ్లుగా గిరిజన కుటుంబానికి తప్పని వేధింపులు
- బాస్ పై చర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలం
- న్యాయం కోసం ఉద్యమిస్తామంటున్న బాధిత గిరిజన కుటుంబం

సాధారణంగా ఒక వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఒక ఫిర్యాదు వస్తే ఆగమేఘాల మీద కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటారు. ఇది ఒక సామాన్యుడిపై పోలీసులు చూపే చట్టపరమైన చర్యలు. అదే సంఘంలో పేరు ప్రతిష్టలు ఉంటే ఫిర్యాదు చేసి మూడేళ్లు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా చట్టాన్ని ఉన్నవాళ్లకే అనుకూలంగా చేస్తారనడానికి నిదర్శనం...



2 లో..

◆ లక్ష్మీదేవిపల్లి, ప్రజాజ్యోతి



# గంధోత్సవంతో గుబాళించిన మతసామరస్యం

–ఇల్లందులో ఘనంగా 22వ ఉర్సు ఉత్సవాలు
–ఉర్సోత్సవంలో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మికం
–అలరించిన నృత్యాలు, కోలాటాలు



2 లో...

# బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

–ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించాలి

–ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా, తాతా మధు



*భద్రాచలం, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ రేగా కాంతారావు, తాతా మధులు అన్నారు. ఆదివారం చర్ల మండల బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ముగించుకుని తిరుగు ప్రయాణంలో భద్రాచలంలో ఆగి మండల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని అన్ని వార్డుల్లో తిరిగి బలోపేతం చేయాలని, ప్రజాసమస్యలపై వార్డుల వారీగా అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, సీనియర్ నాయకులు పడిసిరి శ్రీనివాస్, ప్రదీప్, కొండవీటి థామస్, బద్ది బాబి, అనిల్కుమార్, ప్రసాద్లు పాల్గొన్నారు.

# శాసనసభ్యుడే సామాన్యుడిగా....

వన సమారాధనలో వరుసలో నిలబడిన ఎమ్మెల్యే...

నిరాడంబరతకు నిలువెత్తు రూపం....



*భద్రాచలం, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి ):*

నేటి ప్రజాస్వామ్య దేశంలో గ్రామపంచాయతీ వార్డు మెంబరే ఆర్భాటాలు చేస్తుంటే ఆయన సాక్షాత్తు భద్రాచలం నియోజకవర్గానికి శాసనసభ్యులు. వృత్తిపరంగా వైద్యుడిగా ఉన్న ఎమ్మెల్యే వెంకట్రావు సాదాసీదా మనిషిగా అందరిలో కలిసి పోయే గుణం కలిగిన వ్యక్తిగా పేరు ఉంది. ఆ విషయాన్ని మరోసారి రుజువు చేశారు. ఆదివారం స్థానిక రాజుగారి తోటలో ద్వారకానగర్ కాలనీ వాసులు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అదే కాలనీలో ఉంటున్న ఏమ్మెల్యే తెల్లం వెంకట్రావు కుటుంబ సభ్యులతో హాజరైయ్యారు ... అందరితో ఆడుతూపాడుతూ చక్కగా గడిపారు ... అనంతరం మధ్యాహన భోజన సమయంలో అందరితో పాటు సామాన్యుడిలా ప్లేట్ ను పట్టుకొని వరుస లో నిల్చున్నారు. శాసనసభ్యుడు అయిన సామాన్యుడిగా వరుస లో నిల్చోవడంతో ... నిరాడంబరతకు నిలువెత్తు రూపం ఎమ్మెల్యే వెంకట్రావు అంటూ కాలనీ వాసులు చర్చించుకున్నారు.

## ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి -రమ, ఎం ఈ ఓ




**భద్రాచలం టౌన్, డిసెంబర్ 1, (ప్రజాజ్యోతి )**

ఆదివారం భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు రమ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అగ్రగామిగా ఉండాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందాలని సూచించారు. వ్యవసాయం, తరగని ఇంధన వనరులు మొదలైన వాటిని వినియోగించుకుని భారతదేశంలోనే మన రాష్ట్రాన్ని ప్రప్రథమంగా ఉంచేందుకు విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉండి విద్యార్థులు విద్యలో 100 శాతం ఉత్తీర్ణతకి కృషి చేయాలని విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందాలని వివరించారు. ఈ సందర్బంగా పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు. పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు సువర్ణ పుష్పార్చన



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి )**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం స్వామి వారికి అర్చకులు సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఉదయం 4 గంటలకే అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణం, పవిత్ర గోదావరి జలంతో అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. అనంతరం రామయ్య నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భద్రాచలం రామాలయంలో ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. ఖమ్మం, భద్రాద్రి జిల్లా నుంచి కాకుండా పలు జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు ఉదయాన్నే రామాలయానికి చేరుకున్నారు. ముందుగా పవిత్ర గోదావరిలో భక్తులు స్నానాలను ఆచరించి మొక్కులు చెల్లించారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

**దేవస్థానంలో ప్రజా పాలన విజయోత్సవాలు ప్రారంభం**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాలను ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు. ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు దేవస్థానంలో ప్రజా పాలన విజయోత్సవాలు గోపూజతో ప్రారంభం అయిందని ఈవో తెలిపారు. నేటి నుంచి తొమ్మిది రోజులపాటు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు.



# మా కుటుంబానికి .. రక్షణ కల్పించండి సారు..

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి ):**

లక్ష్మీదేవి పల్లి మండలంలో గిరిజన కుటుంబానికి చెందిన, భూకబ్జాలకు పాల్పడిన ఓ విద్యా సంస్థల అధినేత అల్లుడు అయినా ఓ వ్యక్తి పై మూడేళ్ల క్రితం నమోదైన ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు అది ఉండగానే మరో రెండు సార్లు 2019 నుండి 2024 వరకు ఎస్సీ ,ఎస్టీ , అట్రాసిటీ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. వాటితో పాటు భూకబ్జా ఆరోపణలపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. జిల్లా పోలీసులు సంఘంలో పేరు ప్రతిష్టలు ఉన్న విద్యాసంస్థకు చెందిన యజమాని అల్లుడు కావడం. ఈ కేసులను పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు సైతం ఉన్నాయి అనడానికి ఈ కేసులే నిదర్శనం. లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన బాస్ అనబడే వ్యక్తి ఆ మండలంలో ఎక్కడ భూమి కనబడిన ఖాళీగా ఉన్న భూములను కబ్జా చేస్తూ అడ్డు వచ్చిన వారిని బెదిరించడం అతనికి నిత్య కృత్యం. ఎవరైనా అడ్డువస్తే పోలీసులకు, కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని అంటే ఫిర్యాదు దారులపై తన అనుచరులపై దాడికి సైతం పాల్పడతాడు. ఇందుకు నిదర్శనం : చింతా రమేష్ పై దాడి చేపించడమే. కాకుండా తనను ఏ అధికారి ఏం చేయలేదని బెదిరించడం కోసమెరుపు. లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన వజ్జ పాపమ్మ సుమారు రెండెకరాల గిరిజనుల భూమిని కబ్జా చేసి ఖాళీ చేయాలని గత మూడేళ్లుగా వేధింపులకు పాల్పడుతున్నాడు. ఆ బాస్ చేస్తున్న వేధింపుల విషయంలో గిరిజన కుటుంబం పోలీస్ అధికారులతోనూ మండల స్థాయి పోలీస్ అధికారులతోనూ, జిల్లా ఎస్పీతోను ఫిర్యాదులో భూమిని ఖాళీ చేసి వెళ్లిపోవాలని కులం పేరుతో దూషించడంతో పోలీసులకు, ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని ఎస్పీ కి ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాలతో తో లక్ష్మీదేవి పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుతో పాటు భూకబ్జా ఆరోపణల పై కేసు నమోదైన అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గిరిజన కుటుంబానికి వేధింపులు మరింతగా ఎక్కువ అయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, భూ కబ్జాదారుడు నుంచి రక్షణ కల్పించి తమకు న్యాయం చేయాలని గిరిజన కుటుంబం అధికారులను వేడుకుంటుంది.

గత మూడేళ్లుగా నాకు ఉన్న రెండెకరాల భూమిని వదిలేసి వెళ్లాలని మీరు ఎలా బతుకుతారో చూస్తానంటూ బెదిరిస్తున్నాడు. మా ఇంటి చుట్టూ బుల్లెట్ బండి వేసుకొని తిరుగుతూ, కులం పేరుతో దూషిస్తూ, ఆయనతో పాటు తన అనుచరుల బలగంతో బెదిరిస్తున్నాడు. ఈ విషయమై తనకు రక్షణ కల్పించాలని లక్ష్మీదేవి పల్లి పోలీసులకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తూనే ఉన్నాను. ఇప్పటికైనా అధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని, మాభూమి మాకు అందేలా చేయాలని జిల్లా ఎస్పీని వేడుకుంటున్నాను.

**మాకు రక్షణ కల్పించండి సారు... వజ్జా పాపమ్మ ( బాధితురాలు)**



**గతంలో చింత రమేష్ పై దాడి చేసిన (ఫైల్ ఫోటో)**



# గందోత్సవంతో గుబాళించిన మతసామరస్యం





**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**

ఉర్సు మహోత్సవంలో ఇల్లందు ప్రాంతమంతా ఆధ్యాత్మికతో పరవశించిపోయింది. వేలాదిగా ఉరుసు మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన భక్తజనంతో పట్టణంలోని పురవీధులన్నీ కిక్కిరిసిపోయాయి. 22 ఏళ్లుగా ఇల్లందులో జరుగుతున్న ఉర్సు వేడుకల్లో కుల మతాలకు అతీతంగా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శాంతికి ప్రతిరూపంగా భక్తజనం అంతా తెల్లని వస్త్రాలు ధరించి ఎంతో క్రమశిక్షణతో పట్టణంలోని హసేన్-హుసేన్ నాల్ హైదర్ నుంచి సత్యనారాయణ పురంలోని దర్గాకు పవిత్ర సందల్, నిషానీలను బగ్గీలతో ఎంతో క్రమశిక్షణతో ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. సందల్ ఊరేగింపులో భాగంగా భక్తజనం అంతా ఎంతో భక్తిశ్రద్ధలతో



అడుగడుగున పవిత్ర జలాలతో స్వాగతం పలికారు. పట్టణం నుండి ప్రారంభమైన ఉర్సె షరీఫ్ ఉత్సవాలు ఆలయ మాలిక్ లు, భక్తులు, అయ్యప్ప మాలదారులు తీసుకొచ్చారు. ఊరేగింపు అనంతరం సత్యనారాయణ పురం దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉర్సు మహోత్సవంలో కులమతాలకతీతంగా జిల్లా నుంచి కాకుండా ఉమ్మడి రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. 22 సంవత్సరాలుగా ఇల్లందులో కొనసాగుతున్న హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు.

ఇల్లందు పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో వెలసిన హజరత్ కాసిం దుల్హా దర్గా షరీఫ్‌కు సంబంధించిన ఉర్సు ఉత్సవం ఎంతో కన్నుల పండుగగా సాగుతుంది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి తరువాత వచ్చే అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉర్సు మహోత్సవం ప్రతి ఏటా భక్తజనం పెరుగుతూ వస్తున్నారు. గతంలో పట్టణానికే పరిమితమైన ఈ ఉర్సు ఉత్సవాలను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పోటేత్తుతున్నారు. నమ్మి కొలిచిన వారి కోరికలు తీర్చే విధంగా హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ విరాజిల్లుతుందని భక్తులు పేర్కొంటున్నారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో మతాలకతీతంగా భక్తులు పాల్గొంటూ మతసామరస్యానికి భిన్నత్వంలో ఏకత్వంగా హజరత్ నాగుల్ మీరా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని భక్తులు పేర్కొంటున్నారు.

# హామీలు ప్రజాపాలన ప్రభుత్వంలోనే అమలు

**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**



ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రజాపాలన ప్రభుత్వంలో తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాల ఇంచార్జ్ సౌజన్య లు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన దుబారా ఖర్చు వల్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పడుతూ పథకాలను కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి అయ్యిందని, త్వరలోనే రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు. మరో కొన్ని రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకావాలనే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్నందున ఈనెల 9వరకు ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. ప్రజలు, వారి సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజల కోసం పని చేసేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్, అజామ్, నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మండల రాము, గోచికొండ శ్రీదేవి, సుదర్శన్ కోరి, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




**టేకులపల్లి, డిసెంబర్ 01, ప్రజాజ్యోతి:**

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మండల విద్యాధికారి జగన్ ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొలిరోజు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఈ వ్యాసరచనలో ఎన్.గీత ప్రథమ స్థానం సాధించన ను జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, సీనియర్ టీచర్ మంద బాబూరావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రెవిన్యూ శాఖ మంత్రి పర్యటన

**టేకులపల్లి, డిసెంబర్ 01, ప్రజాజ్యోతి:**



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమల శంకుస్థాపనకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథి చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయుచున్నారు. 10:30 గంటల సమయంలో సింగ్యా తండా , 11.00 గంటలకు కుంటల్ల, 11:30 గంటలకు ఎరాయి గూడెం, 12:00 గంటలకు ఒడ్డు గూడెం, సంపత్ నగర్ 1:00 గంటలకు మధ్యాహ్నం భోజనం , 2:00 గంటలకు సులానగర్, 2:30 గంటలకు ప్రేగల్లపాడులలో అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పోలీస్ సిబ్బంది తదితర శాఖల అధికారులు అందరూ పాల్గొనాలని తెలిపారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ



**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**

హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా ఆదివారం భక్తులకు పట్టణంలోని అఖి సెల్ పాయింట్ యజమాని పాలెపు ఆనంద్ మజ్జిగ పంపిణి చేశారు. గత కొన్ని ఏళ్ల నుంచి హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఉర్సు ఉత్సవాలలో మడత



**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**

హజరత్ ఖాసీం దుల్హ దర్గా షరీఫ్ 22వ ఉర్సు ఉత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన జూలూస్ వేడుకల్లో ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ హాజరయ్యారు. ఇల్లందు ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వం నిర్దేశించిన పనులన్నీ పూర్తి చేస్తాం: చైర్మన్




**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వం నిర్దేశించిన పనులన్నీ త్వరతగతిన పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఆదివారం మొదటిరోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్ధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వివిధ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుధ్ధ్య పనుల నిర్వహణలో ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలి, కౌన్సిలర్లు, శానిటరీ సిబ్బంది, అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## చిరుజల్లులు... ఆందోళనలో రైతులు

**చంద్రుగొండ, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

తుఫాను ప్రభావం తో చంద్రుగొండ మండలంలో రైతులకు నిద్ర లేకుండా చేసింది. ఆదివారం మేఘావృతమై సాయంత్రం చిరుజల్లులు పడటంతో పత్తి, వరి రైతులు ఆందోళనకు గురయ్యారు. పంట గోసి ఆరబెట్టుకున్న ధాన్యాన్ని రక్షించుకునేందుకు రైతులు పట్టాలుగప్పి వాన దేవుడా వర్షం కురవద్దు అని మొక్కుకుంటున్నారు. పత్తి చేలలో తీతకు సిద్ధంగా ఉన్న పత్తి రైతులకు భారీ వర్షం కురిస్తే నష్టం వస్తుందని రైతులు అంటున్నారు. మరో రెండు రోజులు పాటు ఆకాశం మేఘావృతమై అడపాదడపా వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



## నూతన జియంను కలిసిన ఎఐటియుసి ప్రతినిధి బృందం

**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జియం వీసం కృష్ణయ్యను ఆదివారం ఏఐటియుసి ప్రతినిధి బృందం కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు అంశాలపై చర్చించారు. నూతన జెకె ఓసి ప్రాజెక్టును త్వరగతిన ప్రారంభించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. జియం సానుకూలంగా స్పందించి త్వరగతిన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు ఏఐటియుసి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శులు కె సుందర్, లచ్చిరామ్, షేక్ సర్వర్, జీ వీరన్న, సామల శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, పి. యుగేందర్, రవి కుమార్, జక్కుల శ్రీనివాస్, తిరుపతి, ఇబ్రహీం, పెరుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు కార్యకర్త అసోసియేషన్ టి జి అధ్యక్షులుగా మద్దిశెట్టి

**చంద్రుగొండ, డిసెంబర్ 1( ప్రజా జ్యోతి ):**



సమాచారహక్కుకార్యకర్తఅసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగామద్దిశెట్టిసామేలును జాతీయ అధ్యక్షులు అశోక్ శుక్ల నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణరాష్ట్రప్రధాన సమాచార కమిషనర్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కొత్తగూడెం జిల్లా ఎస్పీలకు సమాచారాన్ని పంపించడం జరిగిందని మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## నూతన జియంగా కృష్ణయ్య భాధ్యతల స్వీకరణ



**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జియంగా వీసం కృష్ణయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జియం కృష్ణయ్య సతిసమేతంగా తన చాంబర్ లో వేదపండితులతో పూజ కార్యక్రమాలు నిర్వహించి భాధ్యతలు స్వికరించారు. అనంతరం ఏరియా ఉన్నతాధికారులు, ఉద్యోగులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియా రాబోయే కాలంలో ఒసిల ద్వారా బోగ్గును వెలికితీసి 2024-25 వార్షిక సంవత్సరానికి గాను సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిబొగ్గు ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు.ఏరియాలోని అన్నిసమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తానని, ఇల్లందు ఏరియాలో నూతన బొగ్గు బావులు తీసి ఇల్లందుకు పూర్వవైభవం తెస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం బొల్లం వెంకటేశ్వర్లు, జియం ఆఫీసు అధికారులు, ఏరియా అధికారులు, గుర్తింపు సంఘ నాయకులు, ప్రతినిద్య సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకోండి

## బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే వార్నింగ్

**జూలూరుపాడు,డిసెంబర్ 1( ప్రజా జ్యోతి )**



ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివారం జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులసమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హాస్టల్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలు దురదృష్టకరమని అన్నారు,వాస్తవాల్లోకి వెళితే తెలంగాణలో 10 సంవత్సరం అధికారం లేకుండా కాంగ్రెస్ పార్టీ ఉన్న ఈ దౌర్భాగ్యానికి వడిగట్టలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గౌరవమైన ఉద్యోగం వదిలి ఐపీఎస్ ఉద్యోగం చేసుకుంటూ ఎంతో భవిష్యత్తు ఉన్న వ్యక్తి ఆయన సామాజిక వర్గానికి ఉపయోగపడాల్సింది పోయి స్వార్థంతో దుర్బుద్ధితో డైలీ వైస్ వర్కర్లను హాస్టల్లో నియమించి ఫుడ్ పాయిజన్ జరిగేందుకు పాల్పడుతున్నారని ఆరోపించారు పది సంవత్సరాలు అధికారం అనుభవించి ప్రజలను మోసం చేసి లక్షల్లో కాలేశ్వరానికి డబ్బులు పెట్టి ప్రజల చేత గెంటివేయబడిన కేటీఆర్ హరీష్ ఆర్ఎస్ ప్రవీణ్లు 5 6 నెలలు అధికారం లేకపోయేసరికి ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు ప్రతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని పెట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యాలపై బదనాం చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. అధికారం లేకపోయేసరికి హాస్టల్ మీద పడి ఫుడ్ పాయిజన్ చేయించి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఈ దౌర్భాగ్యమైన సంస్కృతికి తెర తీస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీని నాశనం చేయాలనుకుంటే చాలా మంది కాలక్రమంలో కలిసిపోయారని అన్నారు పిల్లల మేస్చార్జీలు 40 శాతం పెంచి నా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు హరీష్ రావు కేటీఆర్లు చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు చిల్లర రాజకీయాలు చేస్తే అధికారం ఎప్పటికీ రాదని అన్నారు.

# నీటి కొరతతో అవస్థలు పడుతున్న ప్రజలు

### లో వోల్టేజ్ కారణంగా కాలిన మోటార్లు

### పట్టించుకోని గ్రామపంచాయతీ, విద్యుత్ అధికారులు

### నీళ్లు ఎద్దడితో అవస్థలు పడుతున్న ప్రజలు

**పాల్వంచ(రూరల్),డిసెంబర్01 ,(ప్రజా జ్యోతి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం ఉమ్మడి గ్రామపంచాయతీలో, మూడు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,కారణంగా పంచాయతీలో ఉన్న అన్ని మోటార్లు కాలిపోవడం ఈ స్థితికి కారణం ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన లో వోల్టేజ్ వల్ల ఫ్యాన్ కాలిపోతున్నాయని చెప్పినా కూడా స్పందించకపోవడం ఈ సమస్యకు కారణం ముందే చెప్పిన విధంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి ఉంటే ఈరోజు పంచాయతీలో మోటర్లు కాలిపోకుండా ఉండేవి దీనివల్ల నీరు లేక కనీసం స్నానానికి మూడు రోజుల నుంచి నీరు లేని పరిస్థితి అలాగే గ్రామంలో అయ్యప్ప స్వాములు స్నానాలు ఆచరించడానికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది ఇప్పుడైనా విద్యుత్ శాఖ వారు హెవీ ట్రాన్స్ఫర్మర్లను ఏర్పాటు చేయాలని అలాగే కాలిపోయిన మోటార్లను త్వరగా ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి నాయకుడు ఆంగోత్ నగేష్ మరియు సేవాలాల్ సేన జిల్లా భద్రు నాయక్ మరియు,పాండురంగాపురం మాజీ సర్పంచ్ ఇస్లావత్ దేవి గారు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన జియంను సన్మానించిన అధికారులు



**ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జియంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్యను ఆదివారం సియంఓఏఐ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఎలాంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సియంఓఏఐ ఇల్లందు ఏరియా అధ్యక్షుడు శివ ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పవన్, జాయింట్ ట్రెజరర్ నాగేశ్వరరావు, ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఐఈడి గిరిధర్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, జెకె5 ఓసి, కెఓసి పిఓలు కృష్ణమోహన్, గోవిందరావు, అధికారులు మహేష్, అంజిరెడ్డి, శివ కుమార్, వెంకటేశ్వర్లు, యాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు తరలి వెళ్లిన నాయకులు

**చంద్రుగొండ, డిసెంబర్ 1( ప్రజా జ్యోతి ):**



హైదరాబాదులో జరగనున్న మాలల సింహగర్జనకు మాల మహానాడు మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఆదివారం తరలి వెళ్లారు. తొలుత ప్రధానసంఖ్యలో అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు శంకర్ తదితరులు పూలమాలలు వేసి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బడుగు శంకర్ మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కుట్రతో రాజ్యాంగాన్ని రద్దు పరచడం కోసం ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే క్రిమిలేయర్ క్రిస్టియన్లకు రిజర్వేషన్లు కల్పనపై అనేక కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. షెడ్యూలు కులాల జనాభా కనుగొనగా రిజర్వేషన్లు పెంచాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 341 ని కొనసాగించాలని కోరుతూ మాలలకు జరుగుతున్న అన్యాయాలను బహిరంగ సభల్లో చర్చిస్తారని తెలిపారు. తరలి వెళ్లిన వారిలో దాసరి రామారావు, ఎల్లయ్య ,రాములు, నాగరాజ్ ,మంగయ్య, విజయరావు ,సీతయ్య, తలారి వెంకటి ,రామారావు, బడుగు సీతారాములు, రాజారావు ,బాలకృష్ణ, మధు ,అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

**సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి**



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి )*

భద్రాచలం పట్టణంలో సిఐటియు కార్యాలయంనందు ఆదివారం జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పోరాటాలద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంక్షేమ నిధులను సక్రమంగా కార్మికులకు అందజేసేవాటిలో లోపాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ కార్డులు పొందలేకపోతున్నారని, లేబర్ ఆఫీసర్లకు గతంలో మాదిరి సరైన అధికారాలు లేకపోవడం వలన కేవలం పేరుకు నామమాత్రంగానే లేబర్ ఆఫీసర్లు ఉండటం వలన కార్మికులకు ఏ విధమైన ఉపయోగం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలు వారికికేటాయించినటువంటి నిధులను వారికి అందజేయాలని వాటిని వేరే మార్గాల ద్వారా వేరే వాటికి ఉపయోగించకుండా భవననిర్మాణ కార్మికులకి అందజేయాలని ఈ సందర్భంగా అయన డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఈ విధానాల అవలంబించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులతో ఆందోళనలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి సురేష్, భవననిర్మాణకార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా వుండాలి -కొత్వాల



*పాల్వంచ(రూరల్),డిసెంబర్01(ప్రజా జ్యోతి ):*

మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా వుండి,కులస్థుల అభివృద్ధి కోసం పాటుపడాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,కార్తీక వన భోజన మహోత్సవం సందర్భంగా ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని సుజాతనగర్ లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు వన భోజన మహోత్సవ సభలో కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని, మున్నూరు కాపు కులస్తులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో వుండి,వారి సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానన్నారు,కొత్వాలను సన్మానించిన మున్నూరు కాపు సంఘం,ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువా, బొకేలతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు,సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి శేఖర్,నాగేశ్వరరావు, చిన్న పండు,వివిధ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు కులస్థులు పాల్గొన్నారు.

# కృష్ణకుమార్ జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం

**–బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం**



*భద్రాచలం, డిసెంబర్ 1 ప్రజాజ్యోతి:*

భద్రాచలం న్యాయవాది పాపినేని కృష్ణ కుమార్ న్యాయవాది వృత్తి లో 50 గ్రీష్మ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో ఆయనను వారి నివాసంలో దుష్యాలువాతో సన్మానించి మేమెంటో అందజేశారు. ఈ సందర్భంగా కోట దేవాధానం మాట్లాడుతూ కృష్ణకుమార్ న్యాయవాద వృత్తిలో ఉన్నత విలువలకు,నైతిక విలువలకు కట్టుబడి భవిష్యత్ తరాల న్యాయవాదులకు ఆదర్శం గా నిలిచిన అయనను గౌరవించడం బార్ అసోసియేషన్ ని గౌరవించుకోవడమేనని అన్నారు.న్యాయ పరిజ్ఞానం పై పట్టు సాధించి ,వృత్తి ధర్మం ఆచరించిన సీనియర్ న్యాయవాదని కొనియాడారు.ఆయన సేవలను పలువురు మార్గదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం కృష్ణకుమార్ 80 వ జన్మదిన వేడుకలు, కుటుంబ సభ్యులు న్యాయవాదుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.పలువురు న్యాయవాదులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు..

---

# ఇల్లందు కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడిగా రవీంద్రనాథ్

*ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:*

ఇల్లందు కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడిగా రవీంద్రనాథ్ ను ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన ఆ సంఘ సమావేశంలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా కొమ్మినేని రమేష్, ఉపాధ్యక్షులుగా ఆళ్ల నాగేశ్వర రావు, కోశాధికారిగా జవ్వాజి వేణు ప్రసాద్, సహాయ కార్యదర్శిగా గుజ్జర్లపూడి రాంబాబు, ప్రచార కార్యదర్శిగా దుద్దుకూరి సుమంత్ లతో మరో 10ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శాగంటి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులుగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నామా సుధాకర్, మాదినేని శ్రీనివాస్, నేలవెల్లి నరసింహారావు, అడ్వకేట్ నాగండ్ల మల్లికార్జున్, నూతనపాటి వెంకటేశ్వర్లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కమ్మ సంఘ సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

















---

# భక్తులకు జ్యూస్ ల పంపిణీ



*ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:*

ఇల్లందులో జరగనున్న హజరత్ నాగుల్ మీరా మౌలా ఛాన్ దర్గా ఉర్సు ఉత్సవాల ఊరేగింపులో భాగస్వాములైన ప్రజలకు పట్టణంలోని మహాలక్ష్మి జ్యువెలరీ యజమాని సునీల్ శంక్వార్ జ్యూస్ లను పంపిణి చేశారు. ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏటా భక్తులకు జ్యుస్ లను పంపిణీ చేయడం జరుగుతుందని మహాలక్ష్మి జ్యువెలరీ యజమాని సునీల్ శంక్వార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహన్, శ్రీధర్, వినోద్ సాహు, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన తర్వాత సమాజ సేవలో వుండాలి-కొత్వాల



*పాల్వంచ(రూరల్), డిసెంబర్ 01, (ప్రజా జ్యోతి ):*

తమ విధుల నుండి పదవి విరమణ పొందిన అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవలో గడపాలని డిసిఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,పాల్వంచలోని న్ఎండీసి ఉద్యోగి, 3 వార్డు గాంధీనగర్ నివాసి, నాయకులు బానోత్ బాలూనాయక్ పదవి విరమణ సందర్భంగా కొత్వాల ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సమాజసేవ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు,నిత్యం ప్రజలకు చేరువలో వుంటూ,ప్రజాసేవ చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి,కోనేరు సత్యనారాయణ,నాయకులు జలీల్,మజీద్,కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు,నూకల రంగారావు,బాలినేని నాగేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్,చిన్నపండు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రికి చేరిన గోవిందరెడ్డి పాదయాత్ర




*భద్రాచలం, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి ):*

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని 2023లో అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టడంతో ఆయన సురక్షితంగా విడదలైన నేపథ్యంలో గ్రేటర్ విశాఖ 69వ వార్డు కార్పోరేటర్, మాజీ ఎంబీసీ చైర్మన్ కాకి గోవిందరెడ్డి చేపట్టిన పాదయాత్ర ఆదివారం భద్రాచలం చేరుకుంది. విశాఖ జిల్లా తుంగ్లాం గ్రామం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రగా వెళ్లి రామయ్యను దర్శించుకుంటానని మొక్కుకోవడంతో ఆ మొక్కును చెల్లించుకునేందుకు డిసెంబర్ 20న పునర్వసు నక్షత్రం నాడు ఉదయం 6.45 గంటలకు ప్రారంభించిన పాదయాత్ర ఆదివారానికి భద్రాచలం చేరుకోవడంతో ముగిసిందని, ఈ యాత్ర 12 రోజుల పాటు 370 కిలోమీటర్ల మేర సాగిందని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ప్రజలు గ్రామగ్రామాన తనకు సహకరించి స్వాగతం పలికినందుకు వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాదయాత్రలో కాకి గోవిందరెడ్డితో పాటు 30 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ చర్ల మండల విస్తృత స్థాయి సమావేశం

చర్ల,నవంబర్ 30 (ప్రజా జ్యోతి )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఆదివారం నాడు టిఆర్ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చర్ల మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆదివారం చర్ల మండల టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందుగా మండలం టిఆర్ఎస్ కార్యకర్తలు మండల సరిహద్దులోని తేగడ గ్రామం వద్ద నాయకులకు స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహిస్తూ తేగడ నుండి చర్ల మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపం వద్దకు చేరుకున్నారు. అనంతరం సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ




ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలను దుయ్యబట్టారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ, కాంగ్రెస్ కేవలం అధికారంలోకి రావడం కోసం మాత్రమే అలివి కాని హామీలను ప్రజల ముందు గుప్పించారని, అధికారంలోకి వచ్చాక వాటిని ఎలా అమలు చేయాలో తెలియక నానా అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 నెలల కాలంలోనే ప్రజల నుండి అసమ్మతి ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆయన కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు. కాంగ్రెసు విధానాలను గమనిస్తున్న ప్రజలు స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ కే పట్టం కట్టేందుకు మొగ్గుచూపుతున్నారని, రేపు జనవరిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రంలో 100% టిఆర్ఎస్ పార్టీ ముందంజలో ఉంటుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, భద్రాచలం డివిజన్ స్థాయి నాయకులు మానే రామకృష్ణ, చర్ల మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సోయం రాజారావు,మండల నాయకులు కాకి అనిల్, ఇరసవడ్ల రాము, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనక్ ప్రసాద్ ను కలిసిన సెంట్రల్ కమిటీ నేతలు



ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:

ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను ఆదివారం గోదావరి ఖనిలో ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోచికొండ సత్యనారాయణ, కార్యదర్శులు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్, అన్వర్ లు కలిసి సన్మానం చేశారు. తమకు సెంట్రల్ కమిటీ లో స్థానం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇల్లందులో ఐఎన్టియుసి యూనియన్ బలోపేతం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని జనక్ ప్రసాద్ సూచించినట్లు సెంట్రల్ కమిటీ నేతలు తెలిపారు

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి ):



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు..

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిని కలిసిన గోచికొండ

ఇల్లందు, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి:



టిపిసిసి ప్రధాన కార్యదర్శి సౌజన్య ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరినట్లు శ్రీదేవి తెలిపారు.

## ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ నియోజకవర్గ వెన్నం శ్రీకాంత్ రెడ్డి నియామకం.

భద్రాచలం టౌన్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి )



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఒక సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమానికి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త కో ఆర్డినేటర్ గా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని ఇంటింటికి అందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తి చేసుకుందని అన్నారు.

## ప్రభుత్వ ఒక్క సంవత్సర సంబరాల్లో భాగంగా కొత్తగూడెం 2కె రన్

### 2కె రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,కొత్వాల



పాల్వంచ(రూరల్),డిసెంబర్01,(ప్రజా జ్యోతి ):

తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంవత్సరం పాలన విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా సంబురాలు నిర్వహిస్తున్నది.మొదటి రోజు సంబురాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెంలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొని,వివిధ క్రీడలకు సంబందించిన విషయాలపై క్రీడాకారులతో చర్చించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని,వివిధ క్రీడలపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు,ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి పరంధామ రెడ్డి,ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ యుగంధర్ రెడ్డి,మహీధర్,ప్రసాద్,వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో ఫుట్ బాల్ టోర్నమెంట్ ముగింపు



భద్రాచలం టౌన్, డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి )


ఆదివారం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భద్రాచలం ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో 7ఏ సైడ్ ఇన్విటేషన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు జరిగాయి .ఈ టోర్నమెంట్ లొ మొత్తం 12 జట్లు పాల్గొన్నగా ఫైనల్ లో భద్రాచలం మహేష్ మెమోరియల్ టీం, కొత్తగూడెం జట్లు తలపడగా 1–0 తేడాతో కొత్తగూడెం జట్టు విజేతగా నిలిచింది.ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ శ్రీమతి ప్రీతి.సి,సిఆర్పిఎఫ్ మెడికల్ కమాండెంట్ సాహు , సిఆర్పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ యస్. సింగర్ వేల్ , భద్రాచలం పట్టణ సీఐ వై .సంజీవరావు యల్ ఎం బి సూర్యనారాయణ, భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహ స్వామి సన్నిధిలో శ్రీమహాలక్ష్మి హెూమం

భద్రాచలం టౌన్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి )



కార్తీక మాసంలో అత్యంత విశేషమైన పర్వదినం ఆదివారంతో కూడిన అమావాస్య. మంత్ర తంత్ర శాస్త్రాలకు చాలా అనుకూలమైన ఈ కార్తీక అమావాస్య ఆదివారం నాడు భద్రాద్రి దివ్య క్షేత్రంలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకులు శ్రీమాన్ డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8:00 గంటలకు గోపూజ అనంతరం కల్పవృక్ష నారసింహ స్వామి వారికి అభిషేకం 9:00 గంటల నుండి శ్రీమహాలక్ష్మి హెూమం, ఆయుష్య హెూమం, మహా సుదర్శన సహిత సురభిహోమం, శ్రీలక్ష్మినృసింహ హెూమం నిర్వహించడం జరిగింది. హోమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఇళ్లల్లో,వ్యాపారాలలో ద్రుష్టి దోష ప్రభావం తొలగాలని, శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారి మూలమంత్రం తో మంత్రించిన కొబ్బరికాయను అందివ్వడం జరిగింది. ఈ యంత్రం ఇంట్లో కట్టుకుంటే సకల ద్రుష్టిదోష ప్రభావాలు తొలగిపోతాయి అని భక్తుల నమ్మకం,హోమం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.కోరిన కోర్కెలు తీరుస్తున్న దేవుడు. స్వామి వారి దర్శనం కొరకు భక్తులు పోటెత్తారు.



## కోడిపందాల స్థావరం పై పోలీసుల దాడి

### నలుగురు పందెంరాయుళ్ల కేసు నమోదు

ములకలపల్లి, డిసెంబర్ 01, ప్రజాజ్యోతి:

కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులపై ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం కేసు నమోదయ్యింది. ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాత గుండాలపాడు శివారులో కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి నలుగురు వ్యక్తులను, అదుపులోకి తీసుకోగా వారివద్ద నుంచి రూ 2000 లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంఘటన స్థలంలో రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు కోడిపుంజులను, స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. కోడిపందాలు ఆడుతున్న సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా కోడిపందాలు, నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.